తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం \ ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

మంగళవారం 22-04-2025 | పేజీ :-20


## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ వృధాగా నీరు

**కొడంగల్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :** : మిషన్ భగీరథ పైల్‌లైన్ లీకేజీతో నీరు వృథా అవుతున్న సంబంధిత అధికారుల పట్టింపు లేదని గ్రామ ప్రజలు ఆరోపించారు. గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం కోడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ కావడంతో తాగునీరు వృథా అవుతుందని వెల్లడించారు. భగీరథ పైప్‌లైన్ లీకేజి చాలా రోజులుగా అవుతున్న సంబంధిత అధికారులు, పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆరోపించారు. పైప్ లైన్ లీకేజీ తో నీరు వృధాగా పోవడమే కాక నీరు నిలిచి దోమలకు, ఈగలకు ఆవాసాలుగా మారే ప్రమాదం ఉందన్నారు, బయటకు వచ్చిన నీరు లీకేజీ తో ఆగిన తర్వాత పైపులలోకి మురికి నీరు చేరుతుందని జాగ్రత్తలు చేపట్టేలా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.







## కుమ్మరి కుంటలో మట్టి తవ్వకాలు..
## లక్షలాది రూపాయల విలువైన మట్టి తరలింపు...

- ఆయకట్టు రైతులు ఆగ్రహం
- అధికారులకు ఫిర్యాదు.
- మట్టి దందాను పరిశీలించినద రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు.
- ఏడు రోజులలో కుమ్మరి కుంటలో గుంతలు పూడ్చివేయాలి.
- లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు.

**వెల్దుర్తి- మాసాయిపేట (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 21 :** మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామంలో గల కుమ్మరి కుంటను తవ్వేసి లక్షల రూపాయల విలువైన మట్టిని గోల్ఫ్ కోర్ట్ యాజమాన్యం తరలించడంపై సోమవారం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ శివారులో 824 సర్వే

2లో

## గల్ఫ్ నకిలీ ఏజెంట్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి



**హుస్నాబాద్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** గల్ఫ్ ఏజెంట్ల పేరిట మోసం చేస్తున్న నకిలీ ఏజెంట్ల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజుల సంపత్ కుమార్ కోరారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన గల్ఫ్ కార్మికుడు చొప్పరి లింగయ్య భార్య రజితను ఆయన పరామర్శించారు. నెల రోజుల క్రితం దుబాయ్ కి వెళ్లిన లింగయ్య కాళ్లు చేతులు వాపు ఎక్కడంతో చేతిలో డబ్బులు లేక వచ్చే పరిస్థితి లేక తన బాధను సెల్ఫీ వీడియో ద్వారా ఇంస్టాగ్రామ్ లో పెట్టాడు. ఈ విషయం మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలియడంతో అక్కడ ఉన్నటువంటి ఎన్నారై సంక్షేమ సంగం నాయకులను బాధిత కార్మికుడు లింగయ్య దగ్గరికి పంపించినట్లు గాజుల సంపత్ కుమార్ తెలిపారు. వారి లింగయ్య దగ్గరికి వెళ్లి ఆయనతో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించారన్నారు. ఆయనకు అవసరమైన చికిత్సను అందించి వారం రోజుల్లో స్వదేశానికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. దుబాయ్ కి పంపించి పని కల్పిస్తామన్న కంపెనీకి బదులు మరొక కంపెనీలో పనులు పెట్టిస్తున్న నకిలీ ఏజెంట్లను అరికట్టాలన్నారు. అదేవిధంగా దుబాయ్ నుండి హుస్నాబాద్ కు వచ్చిన తర్వాత చొప్పరి లింగయ్యకు అవసరమైన ఉపాధి కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇప్పించాలని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరుతామన్నారు. గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోతున్న కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వెల్లడించారు.

## సిసి రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యత లేకుంటే సహించేది లేదు



### సిసి రోడ్ పనులపై మున్సిపల్ అధికారులకు పట్టింపు లేదు
### శంకుస్థాపన చేసి నెలలు గడిచిన పనులు ప్రారంభం కాలేదు
### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి

**హుస్నాబాద్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణం లో అట్టసంగా శంకుస్థాపన చేసిన సిసి రోడ్ పనులు కొద్దీ మేరకు పనులు ప్రారంభించి వదిలి పెట్టినారని, పనులు ప్రారంభించిన సిసి రోడ్ పనుల్లో నాణ్యత పాటించడం లేదని బిఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తుంది. కనీసం పనులు జరుగుతుంటే మునిసిపల్ కమిషనర్ కన్నెత్తి చూసే పరిస్థితి

7లో

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం



**రాయపోల్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి:** కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వెంటనే వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆధీనంలో దేశవ్యాప్తంగా ఉన్న లక్షల ఎకరాల భూముల వల్ల నిరుపేద ముస్లిం జీవితాల్లో ఎటువంటి ఉపయోగం లేదని, అవన్నీ బడా బాబులకు కొంగుబంగారంలా తయారయ్యాయని అందుకు కొత్త సంస్కరణల ద్వారా వక్ఫ్ బోర్డును ప్రక్షాళన చేయాలని బిజెపి ప్రభుత్వం చెబుతుందన్నారు. దేశంలో అనేక సమస్యలు ఉన్నాయని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు మండిపోతున్నాయని సామాన్యుడు బతికే పరిస్థితి లేదన్నారు. ఇవన్నీ గాలికొదిలేసి కొత్త చట్టాలు తెస్తూ ముస్లిం జీవితాలలో అభద్రత నింపుతున్నారని మండిపడ్డారు. ఎంఐఎం పార్టీను బూచిగా చూపిస్తూ, దాని భుజం పై తుపాకీ పెట్టి సామాన్య ముస్లింలను హత్య చేసే కుట్ర వంటిదని విమర్శించారు. ఏ నిరుపేద ముస్లిం వర్ఫ్ భూముల గురించి ఎవరినీ న్యాయం చేయమని అడగలేదని, ఇది దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది ముస్లింల అంతర్గత విషయమని వివరించారు. ఈ భూములు జకాత్ తదితర రూపాలలో గతంలో పెద్దలు ఇస్లాం సమాజపు ధార్మిక అవసరాల కోసం ఏర్పాటు చేసిన భూములని, వాటి విషయంలో ప్రభుత్వాలు జోక్యం సరికాదని ఆమె హితవు పలికారు. వక్ఫ్ భూములంటే వ్యాపార పరమైనవి కావని లాభాపేక్షతో సంబంధం లేకుండా ముస్లింలు షాదీఖానాలు, మసీదులు, మదరసాలు, ఈద్గాలు, కబరస్తాన్ వంటివి నిర్మించుకోవడానికి ఏర్పాటు చేసినవని వాటిపై ప్రభుత్వాల నియంత్రణ అవసరం లేదని దేవాలయ భూములు విషయంలో హిందూ సమాజానికి ఉన్నట్టే స్వతంత్ర సంస్థలు సరిపోతాయాని, అందుచేత వక్స్ భూముల విషయంలో జోక్యం సరికాదన్నారు. కాబట్టి వెంటనే ఈ బిల్లు వెనక్కు తీసుకొని మతాలతో సంబంధం లేకుండా దేశంలోని నిరుపేదలను అభివృద్ధి చేసే సంస్కరణలు చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని బీజేపీ ప్రభుత్వానికి సూచించారు.

## కుమ్మరి కుంటలో మట్టి తవ్వకాలు..

**లక్షలాది రూపాయల విలువైన మట్టి తరలింపు...**

నెంబరులో కుమ్మరి కుంట ఆరు ఎకరాల 31 గుంటలో ఉంది. కుంటకు ఆనుకొని ఉన్న భూములను యజమానులు గోల్ఫ్ కోర్టు నిర్వాహకులకు ఇచ్చారు. ఈ క్రమంలో గోల్ఫ్ కోర్ట్ భూమూల అభివృద్ధికి మట్టి అవసరం ఉండడంతో యజమాన్యం ఎలాంటి అనుమతులులేకుండా కుంట ను ఆనుకోని ఉన్న సర్వే నెంబర్ 927 భూములలో నుండి ఆరున్న మీటర్ల లోతు 58 మీటర్ల పొడవు 32 మీటర్ల వెడల్పుతో మట్టిని తీసి తరలించడంతో గ్రామస్తులు మండిపడ్డారు. తాము రోజు పంటలు సాగు చేసుకుంటూ ఇక్కడే తిరుగుతామని, ప్రమాదకరంగా తీసిన గుంతతో తమతోపాటు పశువులకు ప్రాణాపాయం ఉందని యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అక్రమ మట్టి తవ్వకల వద్దకు ఇరిగేషన్ డిఈఈ ఈరాజేందర్, మాసాయిపేట తాసిల్దార్ జ్ఞానజ్యోతి,ఎఈ సిద్ధార్థ, ఆర్ఐ ధన్ సింగ్, సిబ్బంది చేరుకోని పరిశీలించారు. అక్రమ మట్టి తరలింపుకు పెద్ద గుంతలు తవ్వితే నీరు ఎలా నిలుస్తాయని స్థానిక రైతులు మాజీ సర్పంచ్ శంకర్ యాదవ్, నాయకులు స్టేషన్ శ్రీనివాసులు ఆరోపించారు.

## వడ్డేపల్లి గ్రామంలో బడి బాట కార్యక్రమం




**రాయపోల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి:** ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించడం జరుగుతుందని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించడం జరుగుతుంది. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను ప్రభుత్వమే అందిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేయబడుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని, సుధాకర్, ఇంద్రసేనారెడ్డి, వరప్రసాద్, మోహన్, కరుణాకర్, అనిల్ కుమార్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### సిసి రోడ్ నిర్మాణ పనుల్లో

# నాణ్యత లేకుంటే సహించేది లేదు

లేదన్నారు. రోడ్ పై సిసి వేసి రోజులు గడిచిన పనులు పూర్తి చేయడం లేదని వేసిన సిసి కి వాటర్ కుడా పట్టే పరిస్థితి లేదన్నారు. సిసి రోడ్డు పనుల్లో నాణ్యత లేకుంటే కొద్దీ రోజులకే కంకర లేచి ప్రజలకు ఇబ్బందులకు మారానున్నవి అందుకోసం సి సి రోడ్ పనుల పై అధికారులు ఎప్పటికి కప్పుడు పర్యవేక్షణ చేయాలిసి ఉంది కానీ మున్సిపల్ అధికారులు పట్టించుకున్నట్లు కనపడట లేదని ఆరోపించారు. పట్టణంలో 20 వార్డులలో సిసి రోడ్ పనుల కోసం శంకుస్థాపనలు చేసి కొన్ని వార్డు ల్లో మాత్రమే పనులు ప్రారంభించి చేతులు దులుపు కున్నారని మిగిలిన వార్డులో పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. వేసిన సిసి రోడ్ పనుల్లో నాణ్యత లేకుంటే ఐబిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని అదేవిధంగా పనులు చేయని పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, పార్టీ నాయకులు గోనెల మధుకర్, కందుకూరి సతీష్, జెరిపోతుల సునీత, లక్ష్మన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ద గౌడ్ మరణం బాధాకరం

**తొగుట ఏప్రిల్21 (ప్రజా జ్యోతి) :** మండలంలోని పెద్దమాసాన్ పల్లి కి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కోల కనకయ్య గౌడ్ తండ్రి సిద్ద గౌడ్ (70) ఈరోజు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి ఆకస్మికంగా మృతి చెందడం చాలా బాధాకరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద మాసాన్ పల్లి లో ఆయన మృత దేహాన్ని దర్శించి నివాళి అర్పించారు.. కోల కనకయ్య ను పరామర్శించి ఓదార్చి, . సిద్ద గౌడ్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు...పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ లు కంది రాంరెడ్డి, అల్వాల రాజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, నాయకులు మధుసూదన్ రెడ్డి, నరేందర్ గౌడ్, రమేష్, నర్సింలు తదితరులు ఉన్నారు..

## మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ

**హుస్నాబాద్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంజుల దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో. కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చిత్తారి పద్మ రవీందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపాలిటీ పారిశుద్ధ మహిళా కార్మికులకు చీరలు, పురుషులకు టవల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, పట్టణ వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, మాజీ కౌన్సిలర్ లు భూక్య సరోజన, వల్లపు రాజు, పున్న లావణ్య సది, కోమటి స్వర్ణలత సత్యనారాయణ , మార్క అనిల్, గంపల శ్రీనివాస్, వెన్న రాజు, బోనగిరి రజిత, పచ్చిమట్ల రాదా, కమలమ్మ , నాయిని రజిత, శ్రీకాంత్, నగేష్, సాగర్, బత్తుల రవి, తోపాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### -ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**తొగుట ఏప్రిల్21( ప్రజా జ్యోతి):** మండలం లోని గుడికందుల గ్రామం లో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యాన్ని విక్రయించి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. మండలంలోని సొసైటీ, ఐకెపి ద్వారా 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కల్లాల వద్దనే ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు కోరారు. ధాన్యాన్ని విక్రయించడానికి వచ్చిన రైతులకు తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పాల్గొన్నారు..



## భవానీ నగర్, అంబేద్కర్ నగర్లోని స్మశాన వాటిక పనులపై పరిశీలించిన పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** భవానీ నగర్ మరియు అంబేద్కర్ నగర్లో ఉన్న స్మశాన వాటికలో జరుగుతున్న పనులను చుట్టుపక్కల కాలనీల అసోసియేషన్ల అధ్యక్షులు, కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి , అక్కడి పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన చర్యలు తీసుకొని, ప్రజలకు లభించే సౌకర్యాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తామని పున్నారెడ్డి తెలిపారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసు కుంటామని, పూర్తైన తరువాత స్మశాన వాటిక శుద్ధిగా, సమగ్రంగా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## లబ్ధిదారునికి లోక్ ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ కు చెందిన తాటి శ్రీనివాస్ %o/శ్రీ% తాటి బాలనర్సయ్య గారు అనారోగ్య పరిస్థితులతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2,50,000/-ల లోక్ అందజేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ప్రవేట్ ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందుతుంది అన్నారు.సీఎం సహాయానిధి పేద ప్రజలకు కొండంత అండగా మారిందాన్నారు..నియోజకవర్గ ప్రజలు సిఎంఆర్ఎఫ్, ఎల్ వో సి లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## నందిగామలో గ్రంథాలయం మంజూరు చేయండి

**నందిగామ, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** మండల కేంద్రమైన నందిగామలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డికి సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి స్థానిక మండల నాయకులు వినతి పత్రం అందజేశారు. కొత్తగా మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా నందిగామలో గ్రంథాలయ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, చించేటి కృష్ణ గౌడ్, తడకల జంగయ్య స్థానిక నాయకులు ఉన్నారు.

# చలో వరంగల్" బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉద్యమ నాయకులు, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన "ఛలో వరంగల్" బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... అడుగడు గునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధనతో బంగారు మయంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ , బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అత్యంత ఘనంగా ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే ఈ రజతోత్సవ వేడుకలకు జీడిమెట్ల డివిజన్ నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేలా అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అనిల్, పులి మహేష్, నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య

**మాల్ జడ్పీ హైస్కూల్లో బడిబాట కరపత్రాలు విడుదల**

**ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులను చేర్పించాలి**



**యాచారం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో ఆలోచన సృజనాత్మక శక్తిని పెంపొందించేలా విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్యను అందిస్తుందని హెచ్ఎం విమల అన్నారు. మాల్ జడ్పీ హైస్కూల్లో సోమవారం హెచ్ఎం ఆధ్వర్యంలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను బడిబాట సంసిద్ధత కరపత్రాలను టీచర్లు, విద్యార్థులు విడుదల చేశారు. అనంతరం ప్రభుత్వ బడిలోనే పిల్లల్ని చేర్పించాలని కోరుతూ మంతన్ గౌరెల్లిలో ఇంటింటా తిరుగుతూ క్యాంపెయినింగ్ నిర్వహించారు. ప్రభుత్వ బడుల్లో మెరుగైన వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందిస్తోందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించి ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకొని ప్రభుత్వ బడుల బలోపేతానికి సహకరించాలన్నారు. ప్రతి శనివారం 3వ శనివారం తల్లిదండ్రుల టీచర్ల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిపై నివేదికలు రూపొందిస్తారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సహకరించాలని అన్నారు. తల్లిదండ్రులు స్పందించి తమ పిల్లల్ని మాల్ ప్రభుత్వ బడిలోనే చేర్పిస్తామని చెప్పారని టీచర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ సభను విజయ వంతం చేద్దాము.బిఆందో లు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్.




**ముని పల్లి ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** ఈ నెల 27 వ, తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించనున్న రజతోత్సవ మహా సభను విజయ వంతం చేద్దామని ఆందో లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పిలుపు ఇచ్చారు. సోమవారము రోజున పి యస్ ఆర్ గార్డెన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.గత 25 సంవత్సరాలలో బి ఆర్ ఎస్ రాష్ట్ర పార్టీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం తో రాష్ట్రాన్ని సాధించిన గొప్ప చరిత్ర కలిగి ఉందన్నారు. 10 సంవత్సరాలు అధికారములో ఉండి ప్రజలకు చేరువై మెరుగైన పరిపాలన అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారానికై పరితపించిఆ మలుకు సాధ్యము కానీ హామీలను ప్రజలకు ఇచ్చిందన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని సరిగ్గా నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతము ప్రజలు కే సి ఆర్ నా కోరుకుంటున్నారని,వచ్చే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.పార్టీ నేతలు,కార్య కర్తలు ,కలిసి కట్టుగా ఉండాలని ,అన్నారు.మహా సభను విజయ వంతం చేసేందుకు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలను తరలించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి,పైతరసాయికుమార్, మండల సీనియర్ నాయకులు ,సర్పంచులు, యం పి టీ సీ లు,గ్రామాల మాజీ తాజా సర్పంచులు కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.ఫోటో.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన చట్టం భూ భారతి పై అవగాహన సదస్సు.



**కల్హేర్ మండల కేంద్రానికి వస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**

**రైతులతో ముఖాముఖిగా సమస్యలపై అవగాహన**

**కల్హే ర్. 21. ఏప్రిల్ ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హే ర్ మండల కేంద్రంలో మంగళవారం రోజు జిల్లా కలెక్టరు వల్లూరి క్రాంతి అదేశాల ప్రకారం. భూభారతి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని కల్హే ర్ మండల తాసిల్దార్. కే.శివ శ్రీనివాస్ విలేకరులకు ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తూ తెలిపారు తహసీల్దార్ మాట్లాడుతూ భూ భారతి నూతన చట్టంపై అవగాహన .జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆధ్వర్యంలో సదస్సు కార్యక్రమము తేది: 22.04.2025 రోజున మధ్యాహ్నం 1.30 గం – ని లకు కల్హేర్ మండలము రైతు వేదిక నందు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి. పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కర్ , నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు . డాక్టర్ పి సంజీవరెడ్డి. ఎమ్మెల్సీ. మరియు .జిల్లా కలెక్టర్. వల్లూరి క్రాంతి.మరియు అడిషనల్ కలెక్టర్ మరియు తహశీల్దార్ ఆధ్వర్యం నిర్వహించబడుతుందని తెలిపారు . కావున రైతు సోదరులు రైతు సోదరీమణులు మరియు వక్తలు అందరూ ఇట్టి భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమము సభకు హాజరు అయి అవగాహన సదస్సులో పాల్గొని భూభారతిలో ఉన్న మంచి చెడు సమస్యలపై సూచనలు సలహాలు ఇవ్వగలరని తెలియని వాటికి ఉన్నత అధికారుల ద్వారా సలహాలు పొందగలరని. సమస్యల పరిష్కారానికి మీ యొక్క సహకారం అందించి ఇట్టి సభను విజయవంతం చేయగలరని తహసీల్దార్ కే శివ శ్రీనివాస్ కోరారు.



## పాపిరెడ్డి నగర్ లో కొనసాగుతున్న అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ అధికారులకు వినతి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో గత కొంతకాలంగా అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ సోమవారం కూకట్ పల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో అదేవిధంగా కూకట్ పల్లి సర్కిల్ కార్యాలయంలోని ప్రజావాణిలో బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి అధికారులకు వినతి అందిస్తూ విజ్ఞప్తి చేశారు. పాపిరెడ్డి నగర్ బస్తీలో అక్రమంగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి నిత్యం లక్షల లీటర్లను తోడేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. బస్తీలో నీటి ఎద్దడి తలెత్తడంతో పాపిరెడ్డి నగర్ బస్తీ వాసులందరూ ఏకతాటిపైకి వచ్చి వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ గతంలో నిరసనలు సైతం చేపట్టారు. ప్లాంట్ల నిర్వాహకులకు కనీసం కనువిప్పు సైతం కాకపోవడంతో సోమవారం వివిధ విభాగాల అధికారులకు పెద్ద ఎత్తున బస్తీవాసులందరూ తరలి వెళ్లి చంద్రారెడ్డి సమక్షంలో వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ వినతి పత్రాలు అందించి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ బస్తీ వాసులు, సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ, సంఘం ఇతర నేతలు, బస్తి మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు.

## ప్రజావాణి శేరిలింగంపల్లి జోన్ లో ఫిర్యాదులు




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడ ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 27 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 8, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 11, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 5 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

# 27న ఛలో వరంగల్ బహిరంగ సభ విజయవంతం చేయాలి



**బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి**

**మాజీ వార్డ్ సభ్యులు రమేష్**

**మొయినాబాద్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి ) :** నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మొయినాబాద్ మండలం నాగిరెడ్డి గూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు రమేష్ పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ హయాంలో పదేళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా విసుగు వెందుతున్నారని ఆరోపించారు. ప్రజాపాలన అంటూ ప్రజా ధనాన్ని దోచుకుతింటున్నారని పేర్కొన్నారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో బ్రహ్మాండంగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కనీసం ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పాయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం కోసం ఈ నెల 27న ఛలో వరంగల్ సభకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. రజతోత్సవ సభకు మాజీ సీఎం కేసిఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కావున బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన రమేష్ పిలుపునిచ్చారు.

## హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**రాష్ట్రంలో నిలిపివేసిన కారుణ్య నియామకాలు చేపట్టాలి**

**చేసిన తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పుప్పాల అశోక్**

**హైదరాబాద్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** దేశంలో పనిచేస్తున్న హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చట్ట సవరణ చేయాలని రాష్ట్రంలో నిలిపివేసిన కారుణ్య నియామకాలను అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిఫార్సు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని సోమవారం కలసి వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, ప్రకాష్, కమిటీ సభ్యులు కిరణ్, పవన్ మరణించిన హోంగార్డ్ కుటుంబ సభ్యులు నాగరాజు, పాషా తదితరులు పాల్గొన్నారు.





## హాఫీజ్పేట్ సర్వే నెంబర్ 79,39 ఎకరాలు ప్రభుత్వ భూమి నీ పరిశీలించిన సిపిఐ నారాయణ

**- ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వం దగ్గర ఉండాలి లేదా ప్రజలకు ఇవ్వాలి**

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆఫీస్ పెట్ డివిజన్ పరిధిలో గల సర్వే నంబర్ 79,39 ఎకరాల భూమిని పరిశీలించిన సిపిఐ నాయకులు నారాయణ. ప్రభుత్వ భూమి అన్యాకాంతం అధికారులు నిర్లక్ష్య వైఖరి బట్టబయలు చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ వందల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి ప్రవేట్ వ్యక్తులకు ధారా దత్తం చేసిన అధికారులను.వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి అని ఆయన అన్నారు.ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వంతో ఉండాలి లేదంటే ప్రజలకు దక్కాలి అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కూల్చివేతలను సిపిఐ నారాయణసమర్ధించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూమి చాలావరకు కబ్జాలకు గురి అయిందని ఎక్కడ ఖాళీ స్థలం కల్పిస్తే అక్కడ కబ్జాకో రులు గద్దల్ల వాలిపోతున్నారని సిపిఐ నారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సిపిఐ రామకృష్ణ, జిల్లా సమితిసభ్యులు చందు యాదవ్. ఏఐటిసియుసి మండల అధ్యక్షులు తుపాకుల రాములు,ఎన్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్,బి నారాయణ,రఘు. పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహలబ్ధి దారుల ఎంపిక

**కీసర/ఏప్రిల్/21(ప్రజా జ్యోతి):** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ఇందిరామ్మ ఇల్లులు కార్యక్రమంలో భాగంగా నాగారం మున్సిపాలిటీ విజయపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద 9వ వార్డు ఇందిరమ్మ కమిటీ చైర్మన్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి అధ్యక్షత నిర్వహించిన కమిటీ సమావేశంలో కాళీ జాగా ఉండి గృహ నిర్మాణానికి అర్హులైన వారిని గుర్తించి ఎంపిక చేశారు ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణం కొరకు అంది ంచే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గారు మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెల్లి సుధాకర్ రెడ్డి,దాసరి రాంరెడ్డి, మాదిరెడ్డి రాజిరెడ్డి, వార్డ్ ఆఫీసర్ లక్ష్మి, బిల్ కలెక్టర్ బిక్షపతి, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, దాసరి విజయలక్ష్మి, పంజాల జయమ్మ కాలనీ వాసులు చండీ శ్రీనివాస్ ప్రభాకర్ రెడ్డి పంజాలా నరసింహా గౌడ్,కిషన్ నాయక్, జ్ఞానేశ్వరి,ఎల్లేష్ గౌడ్, విశాల, సత్యనారాయణ ప్రసాద్,వివేక్, ఎల్లయ్య పాల్గొన్నారు

## జీతాలు లేక ఇబ్బంది పడుతున్న 1962 పశు సంచార వైద్య సిబ్బంది



**కీసర/ఏప్రిల్/21(ప్రజా జ్యోతి):** మేడ్చల్ జిల్లా పరిధిలో పశు సంచారా వైద్య సేవలు అందిస్తున్న 1962 సిబ్బంది గత మూడు నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారని మేడ్చల్ జిల్లా పశు సంచార వైద్య వాహన సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అని మేడ్చల్ జిల్లా 1962 సిబ్బంది తమ ఆవేదన వ్యక్తం చేశారు గవర్నమెంట్ గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వకున్న కానీ మూగా జీవాలకు తాము వైద్య సేవలు అందిస్తున్నాము అని మేడ్చల్ జిల్లా 1962 సిబ్బంది తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 పశు సంచార వైద్య సేవల సిబ్బందికి జీతాలు మంజూరీ చేయాలనీ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు

### జొన్నలకొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. బిరాయి కోడ్ ,ముని పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యం.సుధాకర్ రెడ్డి. ముని పల్లి

**ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** రైతులు జొన్నాలకొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాయికోడు,ముని పల్లి ,మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారి వ్యాపారుల నుంచి నష్టపోవద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది అని అన్నారు. మండల పరిధిలోని పెద్ద చెల్మెడ, గ్రామములో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ,రాయి కోడు ,కొనుగోలు కేంద్రాల్లో అనుమతులున్నాయి.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్**

**చేవెళ్ల ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** ఎస్ఎఫ్ఐ 5 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ అన్నారు. సోమవారం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ సమావేశాన్ని స్థానిక అంబేద్కర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ పాల్గొని మాట్లాడుతూ... కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశ విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేసిందని అరకొర నిధులు కేటాయించి విద్యాభివృద్ధి చేయకుండా కార్పొరేట్ ప్రైవేట్ రంగానికి విద్యను అప్పజెప్పే కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిజెపి తీసుకు వచ్చిన నూతన విద్యా విధానం అమలు చేయాలంటే దేశంలో నాలుగు లక్షల 82 వేల కోట్లు అవసరం కాక 1,25,000 కోట్లు అంటే కేవలం మొత్తం బడ్జెట్లో 2.32% మాత్రమే కేటాయింపు చేశారని జిడిపిలో 0.2% మాత్రమే నిధులు కేటాయించారు. విద్యను కార్పొరేట్ సెక్టార్ కోసం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. మోడీ ఐఐటీలు సెంట్రల్ యూనివర్సిటీలు కనీస నిధులు ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు ట్రైబల్ యూనివర్సిటీలకు నిధులు ఇవ్వలేదని జిల్లాకు నవోదయ ఏకలవ్య పాఠశాలల ప్రస్తావన లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా విద్యకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని జిల్లా అధ్యక్షులు




ప్రణయ్ డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యారంగ పరిస్థితిపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు దిక్సూచి కోసం జిల్లాలో అన్ని స్థాయిలో మహాసభలు జరుపుకొని ఎస్ఎఫ్ఐ 5 వ రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో జరుపుతున్నామని ఈ మహాసభలకు విద్యార్థులు మేధావులు ప్రజలు పాల్గొనాలని కోరారు.

**ఎస్ఎఫ్ఐ నూతన డివిజన్ కమిటీ ఎన్నిక**

చేవెళ్ల ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్ డివిజన్ ఉపాధ్యక్షులుగా సమీర్ యశ్వంత్ వివేకానంద దిలీప్ సహాయ కార్యదర్శిగా చరన్ గౌడ్ చందు తేజ పందు సోషల్ మీడియా చిరంజీవి స్థాయి గణేష్ డివిజన్ కమిటీ సభ్యులుగా దేవేందర్ సాయి గౌడ్ రాహుల్ హరికృష్ణ బన్నీ నవీన్ శశాంక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈస్టర్ పర్వదినం ఎఫ్ ఎం సి వాలీబాల్ మరియు టోర్నమెంట్

**మొయినాబాద్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించడం జరిగింది, గత కొన్ని సంవత్సరాలుగా ఈస్టర్ సందర్భంగా ఎఫ్ఎంసీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు ,అదే మాదిరిగా ఈ సంవత్సరం కూడా నూతనంగా ఎన్నికైనటువంటి అంబేద్కర్ సంఘము అధ్యక్షులు డి మహేష్ మరియు ఆర్గనైజర్స్ కే శాంతి కుమార్ డి అంకిత్ డీ ప్రదీప్ డి రాహుల్ సమక్షంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు ముఖ్య అతిథులుగా ఫెయిర్ యు మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ మొయినాబాద్ జిల్లా అధికారి రెవరెండ్ విజయరావు, గారు అభినవ్ పాస్టర్, మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాబాద్ ప్రవీణ్, మండల యూత్ ప్రెసిడెంట్



పూసల పరమేష్, మాజీ వార్డ్ మెంబర్ కే శ్రీనివాస్, డి, చంద్రబాబు, డి ,వరప్రసాద్, జి శ్రీకాంత్, డి.శ్రీకాంత్,%o% రాజ్ కుమార్, కొండల్ ప్రవీణ్, ప్రమోద్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ హయాంలోనే రోడ్లకు పెద్దపీట

**కొత్తూరు, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మున్సిపాలిటీలలో రోడ్లకు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కొత్తూరు మున్సిపాలిటీలో టియుఎఫ్ఐడిసి నిధుల నుండి రూ. 1కోటి రూపాయలతో బైపాస్ నుండి కస్తూర్బా హాస్టల్ వరకు సిసి రోడ్ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్ సోమ్లా నాయక్ తో




కలిసి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ,వైస్ చైర్మన్ డోలి రవీందర్,మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ జగన్,జనార్ధన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్తయ్య, ఆంజనేయులు గౌడ్,మాజీ ఎంపిటిసి బ్యాగరి యాదయ్య, ఇందూరి శ్రీనివాస్,యువ నాయకుడు నవీన్ చారి,శివ గౌడ్,ఆనంద్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యుడు గోవింద్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకమర్రి నరసింహ,చింత సాయి తేజేశ్వర్,పాశం కృష్ణ,గాలిగాని యాదయ్య,తుప్పర బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బావికాడి శంకర్
- ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక
- నూతన అధ్యక్ష కార్యదర్శులుగా అజయ్, విప్లవ్ కుమార్
- మూడు రోజులపాటు ఖమ్మంలో రాష్ట్ర మహాసభలు




**యాచారం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భావికాడి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించడంతోపాటు ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడారు. మహాసభలు ఖమ్మంలో ఈ నెల 25, 26, 27న 3 రోజులపాటు జరగనున్నాయన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు, గురుకుల హాస్టల్లకు సొంత భవనాల నిర్మాణం, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ ఔట్సోర్సింగ్ పర్మనెంట్ పోస్టులను భర్తీ ఇతర విద్యారంగ సమస్యలపై మహాసభల్లో చర్చ జరగనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మాధగోని అజయ్ గౌడ్, కంబాలపల్లి విప్లవ్ కుమార్ తోపాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వంశీ, తరంగ్, నాయకులు వంశీ, శివ, గోపాల్, క్రాంతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇంద్రసేనారెడ్డి పుట్టినరోజు వేడుకలు

- పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి

**చేవెళ్ల ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి పుట్టినరోజు వేడుకలను బిజెపి, బీజేవైఎం నాయకులు చేవెళ్ల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఇంద్రసేనారెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి కేక్ కట్ చేయించి శాలువతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో పార్టీలో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, అదేట్ల శ్రీనివాస్, జై శంకర్, వెంకట్ రాంరెడ్డి, అశోక్, ప్రవీణ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమోహన్, పిసరి శ్రీకాంత్ రెడ్డి, సాగర్, వెంకటేష్, మచెందర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, జయసింహ, విష్ణు, సాయి, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# హాఫీజ్పేట్ సర్వే నెంబర్ 79,39 ఎకరాలు ప్రభుత్వ భూమి నీ పరిశీలించిన సిపిఐ నారాయణ

- ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వం దగ్గర ఉండాలి లేదా ప్రజలకు ఇవ్వాలి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆఫీస్ పెట్ డివిజన్ పరిధిలో గల సర్వే నంబర్ 79,39 ఎకరాల భూమిని పరిశీలించిన సిపిఐ నాయకులు నారాయణ. ప్రభుత్వ భూమి అన్యాకాంతం అధికారులు నిర్లక్ష్య వైఖరి బట్టబయలు చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ వందల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి ప్రవేట్ వ్యక్తులకు ధారా దత్తం చేసిన అధికారులను.వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి అని ఆయన అన్నారు.ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వంతో ఉండాలి లేదంటే ప్రజలకు దక్కాలి అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కూల్చివేతలను సిపిఐ నారాయణసమర్థించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూమి చాలావరకు కబ్జాలకు గురి అయిందని ఎక్కడ ఖాళీ స్థలం కల్పిస్తే అక్కడ కబ్జాకో రులు గద్దల్ల వాలిపోతున్నారని సిపిఐ నారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సిపిఐ రామకృష్ణ, జిల్లా సమితిసభ్యులు చందు యాదవ్. ఏఐటిసయుసి మండల అధ్యక్షులు తుపాకుల రాములు,ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్,బి నారాయణ,రఘు. తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అఘోరీ అనుచిత వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం

- మాల మహానాడు మండల అధ్యక్షులు మండలి గోపాల్
- అఘోరీపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు

**యాచారం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అఘోరీ చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మండల మాల మహానాడు అధ్యక్షుడు మండలి గోపాల్ అన్నారు. సోమవారం గోపాల్ ఆధ్వర్యంలో మాల మహానాడు, మాల సంఘాల నాయకులు అఘోరీపై పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. గోపాల్ ఇతర నాయకులు మాట్లాడారు. గత మూడు రోజుల క్రితం తెలుగు రాష్ట్రాల్లో సంచరిస్తున్న (శ్రీనివాస్) లేడీ అఘోరీ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలోని అంబేద్కర్ అభిమానుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. దేశానికే తలమానికంగా ఉండేలా రాజ్యాంగాన్ని అందించిన మహానుభావునిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని ఈ విషయమై చర్యలు తీసుకోవాలని పోలీసుల్ని కోరారు. ప్రధాన కార్యదర్శి లకుమల్ల కృష్ణ, ఉపాధ్యక్షులు నాగటి లక్ష్మణ్ పలువురు నాయకులు ఫిర్యాదు అందజేసిన వారిలో ఉన్నారు.



# అనురాగ్, అరిజోనా విశ్వవిద్యాలయం మధ్య కీలక ఒప్పందం



**సోమాజిగూడ, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** అనురాగ్ విశ్వవిద్యాలయం మరియు అరిజోనా స్టేట్ విశ్వవిద్యాలయం మధ్య కీలక భాగస్వామ్య ఒప్పందం కుదిరిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను సులభతరం చేయడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమన్నారు. తద్వారా విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్, వ్యాపారం, మేనేజ్మెంట్ వంటి రంగాల్లో బ్యాచిలర్ లేదా మాస్టర్ డిగ్రీలను సాధించే అవకాశం పొందుతారు. భారత్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ కాలేజీలో విద్యార్థులు తమ చదువును ప్రారంభించి, తర్వాత అమెరికాలోని లో తమ డిగ్రీని పూర్తి చేయవచ్చు. అలా 40% వరకు ఖర్చును ఆదా చేస్తూ, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డిగ్రీని సులభంగా పొందవచ్చని అన్నారు. ఈ భాగస్వామ్యం అంతర్జాతీయ విద్యకు అవకాశాలను పెంచుతుంది. దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తుంది. ప్రపంచీకరణ వేగంగా జరుగుతున్న ఈ కాలంలో విద్యార్థులు విజయవంతంగా ఎదగడానికి అవసరమైన సామర్థ్యాలను అందిస్తుందన్నారు. స్పష్టమైన, ఖర్చు తగ్గించే విద్యను అందించడంతోపాటు, ఇది విద్యార్థులకు అంతర్జాతీయ అనుభవాన్ని కలిగిస్తుంది. పోటీతత్వ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తూ, అంతర్జాతీయ విద్యను తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తెస్తుందన్నారు. ఈ సందర్భంగా అనురాగ్ విశ్వవిద్యాలయం, ఏఎస్‌యూ సంయుక్తంగా ఒక ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించాయి. ఈ సమావేశంలో అమెరికా కాన్సులేట్, ఎడ్యుకేషన్ యూఎస్ఏ, హైదరాబాద్‌లోని ప్రముఖ అంతర్జాతీయ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కౌన్సెలర్లు పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం భారతీయ విద్యార్థుల విద్యా, వృత్తిపరమైన భవిష్యత్తును రూపొందించే అవకాశాలను ప్రదర్శించిందన్నారు.



## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

**సత్తా చాటిన కూకట్ పల్లి బ్రాంచ్ విద్యార్థులు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** శ్రీ చైతన్య విద్యా సంస్థ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మరోసారి ప్రభంజనం సృష్టించింది. శ్రీ చైతన్య కూకట్ పల్లి బ్రాంచ్ లో 41 సం. సుదీర్ఘ అనుభవం కలిగి, ఎంతో మంది యువ శాస్త్ర వేత్తలను తయారు చేసి ఆసియా ఖండం లోనే నెంబర్ వన్ గా విరాజిల్లుతున్న ఏకైక విద్యా సంస్థ శ్రీ చైతన్య. దేశ, రాష్ట్ర స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ తాజాగా విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా కూకట్ పల్లి జోన్ ప్రతినిధులు మాట్లాడుతూ తల్లి దండ్రుల, ఆశలకు రూపం పోసి, వాటిని విజయం వైపు సాధించ చేయటానికి దోహద పడిన చిన్నారి విద్యార్థులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కూకట్ పల్లి జోన్ తరుపున అభినందనలుతెలిపారు. కూకట్ పల్లి బ్రాంచ్ విద్యార్థులు జాతీయ స్థాయిలో 48, 120, 143, 463, 594, 685 ర్యాంకులతో 1000 లోపు 6ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిందని అన్నారు. 5000లోపు 23 ఆలిండియా ర్యాంకులు సాధించి తమ సత్తా చాటుకున్నారని అన్నారు. ఇప్పటివరకు 300 పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ ఎగ్జామ్ లో అర్హత సాధించడం విశేషం అని అన్నారు. ఇంతటి అద్భుత విజయానికి కారకులైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, శ్రమించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, సహకరించిన యాజమాన్యానికి, ఇలాంటి విద్యార్థులను అందించిన మార్కెటింగ్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకుడి సోదరుడి వివాహానికి పట్నం అవినాష్ రెడ్డి గారికి ఆహ్వానం

**షాబాద్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి)** షాబాద్ మండలంలోని పెద్దవేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, సహకార సంఘం డైరెక్టర్ చక్కటి దేవేందర్ రెడ్డి గారి సోదరుడి వివాహానికి రావాలని ఈరోజు మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి గారిని కలిసి ఆహ్వానించారు.



## కొండాపూర్ డివిజన్ లో పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలో జనరల్ మేనేజర్ బ్రిజేష్ కి పలు సమస్యల పై వినతిపత్రం అందజేసిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్.వాటర్ బోర్డు జనరల్ మేనేజర్ బీ. బ్రిజేష్ ని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ సోమవారం హఫీజ్పేట్ లో వాటర్ డిపార్ట్మెంట్ కార్యాలయం లో కలిసి కొండాపూర్ డివిజన్ పరిధిలో గల పలు సమస్యలు గూర్చిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ వినతిపత్రంలో ముఖ్యంగా గచ్చిబౌలి వడ్డరబస్తీ (రాజీవ్ నగర్)లో మరొక వాటర్ బూస్టర్ ఏర్పాటు చెయ్యాలని కోరటం జరిగింది. అదేవిదంగా అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, ప్రేమ్ నగర్ బస్తిలలో వాటర్ సప్లై పై పలు రకాల పిర్యాదులు రావటం జరుగుతున్నదని, వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిందిగా కోరారు. అవసరం అయితే వాటర్ సప్లై పై ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం రూపొందించాలని అధికారులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ గారు సూచించటం జరిగింది. నేటి వేసవి కాలంలో బస్తిలలో, కాలనీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మంచి నీటి కొరత రాకుండా, సిబ్బందికి ప్రత్యేక సూచనలు, ఆదేశాలు జారీ చెయ్యాలని అన్నారు. అదేవిదంగా మంజూరు అయ్యి



పెండింగ్ లో ఉన్న పలు వర్క్స్ యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరతగతిన పనులను పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ గారు, జీఎం బ్రిజేష్, డిజీఎం శరత్ కుమార్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మేనేజర్ విక్రమ్ రెడ్డి, అభిషేక్ రెడ్డి ఉన్నారు.

## నేడుసెయింట్ పీటర్స్ స్కూల్ లో వరల్డ్ ఎర్త్ డే ..

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ .21 . (ప్రజా జ్యోతి ):** నేడు వరల్డ్ ఎర్త్ డే ను పురస్కరించుకుని బోయినపల్లి సీతారాంపురం లోని సెయింట్ పీటర్స్ హై స్కూల్ లో స్టార్ అఫ్ ఇన్స్పిరేషన్ పేరిట మంగళవారం సాయంత్రం 5 .30 గంటల నుండి 7 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సువర్ణ ఓ ప్రకటనలో తెలిపారు , ఈ మేరకుఏర్పాటు చేసిన సమావేశం లో ఆమె మాట్లాడుతూ .. పర్యావరణ అవగాహనను ప్రోత్సహించడం మరియు పర్యావరణాన్ని పరిరక్షించడానికి విద్యార్థులు చర్యలు తీసుకునేలా ప్రోత్సహించడం ఈ కార్యకలాపాల లక్ష్యం అని అన్నారు,ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు బంధువులు ప్రతి ఆహ్వానితులేనని అన్నారు . విద్యార్థులలో అవగాహన పెంచడంలో మరియు పర్యావరణ స్పృహను ప్రోత్సహించడంలో ఈ మా ప్రయత్నాన్మ్ ప్రభావవంతం కాగలదని అన్నారు . ఈ కార్యకలాపాలు విద్యార్థులకు పర్యావరణం, దాని సవాళ్లు మరియు దానిని రక్షించడానికి తీసుకోగల చర్యల గురించి తెలుసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు . ఈ కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా, విద్యార్థులు పర్యావరణాన్ని పరిరక్షించడంలో వ్యక్తిగత చర్యల ప్రాముఖ్యతను మరియు మరింత



స్థిరమైన భవిష్యత్తును సృష్టించడంలో వారు పోషించగల పాత్రను అభ్యసించ గలుగుతారని ఆమె వెల్లడించారు ఈ కార్యక్రమానికి పర్యావరణ స్థిరత్వం వక్త చారు ధ్యాయని ముఖ్య అతిధులుగా ఫల్గుణి అవగాహనా కల్పించనున్నారని తెలిపారు . చిన్నారులలో పర్యావరణము పైన అవగాహనా కల్పించడానికి పలు కార్యక్రమాలు నిరవహించడం జరిగిందని చిన్నారు లు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారని తెలిపారు ఇదే తరహాలో స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రు నేడు స్టార్ అఫ్ ఇన్స్పిరేషన్ వరల్డ్ ఎర్త్ డే కార్యక్రమం లో పాల్గొణి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు

## ఉపాధి హామీ కూలీలకు ఈ శ్రామ్ పాలసీ కార్డులు

**- కార్డులు అందజేసిన ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**యాచారం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** అసంఘటిత రంగంలో పనిచేసే వారు ఎవరైనా ఈ శ్రామ్ కార్డులకు దరఖాస్తు చేసుకొని ప్రయోజనాలు పొందవచ్చని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం చౌదర్పల్లి లో రైతు వేదిక వద్ద ఉపాధి హామీ కూలీలకు ఈ శ్రామ్ కార్డులను అందజేశారు. ఈ శ్రామ్ ప్రభుత్వ ఇన్సూరెన్స్ రూ. రెండు లక్షల పాలసీ కార్డులను ఎన్జీవో సంస్థ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించి ఈ శ్రామ్ కార్డులను ఎంపీడీవో ఆధ్వర్యంలో కూలీలకు అందజేశారు. అనంతరం ఎంపీడీవో ఈ శ్రామ్ ఇన్సూరెన్స్ పాలసీ ఆవశ్యకతను వివరించారు. అసంఘటిత రంగంలో పనిచేసే వారికి ఆర్థిక భరోసా కల్పించేలా బీమా సౌకర్యం కల్పించడంతో పాటు మరెన్నో ఉపయుక్తమైన ప్రయోజనాలు చేకూరేలా ఈ శ్రామ్ పాలసీ దోహదపడుతుందన్నారు. ఈ శ్రామ్ పాలసీని కూలీలు



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, ఎన్జీవో సంస్థ ప్రతినిధి అంకిత, స్వచ్ఛంద సంస్థ బ్రహ్మం, శ్రావణి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## నేడు యాచారం రానున్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

**- మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సు**



**యాచారం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక సాయి శరణం గార్డెన్లో నేడు నిర్వహించనున్న భూభారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి రానున్నట్లు తహసిల్దార్ అయ్యప్ప సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్న భూభారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే తో పాటు సదస్సులో కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్డిఓ అనంతరెడ్డి, పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల నిమిత్తమై తీసుకొచ్చిన భూభారతి చట్టంపై ఈ సదస్సులో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అవగాహన సదస్సులో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తహసిల్దారు విజ్ఞప్తి చేశారు.

## సర్వేనెంబర్ 354 లోని ప్రభుత్వ భూములను కాపాడండి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నేడు కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరీముల్లా కుత్బుల్లాపూర్ లోని ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గాజులరామారం సర్వేనెంబర్ 307,326, 42, 329లలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారులు కబ్జా చేయడం దాన్ని ఆపకపోవడం వల్ల మళ్ళీ ఒకసారి నేడు తాజాగా కబ్జాదారులు సర్వేనెంబర్ 354 లో ఉన్న 13 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ రేకుల షీట్లు వేసి కబ్జా చేశారని ఈ కబ్జాలపై ఇప్పటికీ అనేక కథనాలు వచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు వాటిపైన స్పందించకపోవడం దురదృష్టకరమని వెంటనే ఆ ప్రభుత్వ భూములను కాపాడాలని లేకపోతే వచ్చే వారం లోపు ఈ అంశం పైన జిల్లా కలెక్టర్ మరియు హైడ్రా కమిషనర్ సిపిఐ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని అన్నారు. దీనిపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరిముల్లా స్పందిస్తూ వారికి నోటీసులు పంపించామని అది ప్రభుత్వ భూమిని వారి దగ్గర ఏమైనా కాగితాలు ఉంటే తీసుకురమ్మని చెప్పామని కచ్చితంగా ప్రభుత్వ భూములను కాపాడుతామని సిపిఐ నాయకత్వానికి హామీ ఇవ్వడం జరిగింది

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 21 :**మండల పరిధి భుజరంపేట పంచాయతీ పరిధి ఎర్రమట్టి తండాలో సోమవారం మండలంలోని వెల్మకన్నె, తిమ్మాపూర్, పాంపల్లి తదితర గ్రామాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సార్ రామా గౌడ్, యువ నాయకులు పోల నవీన్ కుమార్ శ్యాంసుందర్ శ్రీనివాస్ కాంతారావు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

రాయికోడ్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) రాయికోడు లో ఏర్పాటు చేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచించి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, ప్రతి ఒక్కరి భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుందని రైతులకు వివరించారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలంలోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్‌కు లేదా సీసీఎల్ఏకు అప్పీల్ చేసుకోవచ్చుని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాల్లో



నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. భూ భారతి చట్టం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి,ఆర్డిఓ రామ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏవో మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తీయ గ్రామీణ'ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

**ఏప్రిల్,టప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న పనులను సద్వినియోగం చేసుకోవాలని కల్హేర్ ఎం.పీ.డీ.వో. రమేష్ బాబు కూలీలను కోరారు. మంగళవారం కల్హేర్ గ్రామ శివారులో ఉపాధి హామీ ద్వారా నీటి గుంతలు తవ్వకం పనులను పరిశీలించారు. పని ప్రదేశంలో పనులు చేసే విధానం, కొలతల గురించి కూలీలకు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని తెలిపారు . ఉపాధి హామీ చేస్తున్న పరిసరాల ప్రాంతాలలో వారికి అందుబాటులో త్రాగునీటి సౌకర్యం కలిగించాలని ఫీల్డ్ అసిస్టలకు సూచనలు చేశారు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెనువెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి సంప్రదించాలని ఎండ తాకిడికి వడదెబ్బ యొక్క ప్రభావం ఉంటే పనులను ఎండ తీవ్రతను బట్టి



చేయించాలని కోరడం జరిగింది క్షేత్ర సహాయకులు గుమ్మడి రఘువీర్ . ఎంపీడీవో వెంట ఉన్న సిబ్బంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**కోహెడ, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కోహెడ %ూవీజ% వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, వడ్ల కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం మిల్లులకు తరలింపులో జాప్యం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకేపీ ప్రారంభం అయిన 15 రోజులైనా ఒక్క లారీ ధాన్యాన్ని తరలించకపోవడంపై అధికారులపై ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయాలంటే ధాన్యాన్ని వెంటనే కొనుగొని మిల్లులకు పంపాలని సూచించారు. గత సీజన్‌లో దళారుల అనుచిత ప్రమేయంపై రైతులతో చర్చించి, భవిష్యత్‌లో అలాంటి పరిస్థితులు కలుగకుండా



చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ సభల్లో ఐకేపీ లెక్కలు వెల్లడించాలని సూచిస్తూ, ఐకేపీ ఏపీఎంతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భనలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులి రాజు, బీజేపీ నాయకులు పిల్లి నర్సయ్య, కాంగ్రెస్ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ అబ్దుల్ రఫీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎన్నిక పారదర్శకంగా జరగాలి

**రాయికోడ్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల ఎన్నిక పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అధికారులను ఆదేశించారు. రాయికోడ్ గ్రామం( మండల) గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా కేటాయించాలని నిజమైన లబ్ధిదారుల ఎన్నిక జరగాలని అధికారులు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో ఇల్లు కట్టుకోవడానికి ఖాళీ స్థలం ఉండి,వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు, వితంతువులకు, పేదవారికి నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఎంపిడిఓ షరీఫ్, ఆర్డిఓ రామ్ రెడ్డి, హౌసింగ్ డిఈ మరియు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులు పండించిన పొగాకును కొనుగోలు చేయాలి



### జిల్లా కలెక్టర్ కి రైతు సంఘం వినతి

**అలంపూర్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** అలంపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పండించిన పొగాకును పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష కు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదన్న ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ తో మాట్లాడుతూ జిపిఐ, అలయన్స్, ఐటిసి, విఎస్టి తదితర ప్రైవేట్ కంపెనీలు రైతులతో నేరుగా ఒప్పందం చేసుకొని ఎక్కువ మొత్తంలో పంటను సాగు చేయించి ఇప్పుడు పూర్తి స్థాయిలో పంటను కొనుగోలు చేయకుండా రైతులను తీవ్ర అవస్థలకు గురి చేస్తున్నారని తెలిపారు.గత నెల రోజులుగా కొనుగోలు ఆపివేయడంతో అకాల వర్షాల వల్ల పంట తడిసి నాణ్యత తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనేకమార్లుగా కంపెనీ వారిని కలిసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని, యజమాన్యం స్పందించడం లేదని వివరించారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత కంపెనీ యజమాన్యంతో మాట్లాడి పొగాకు పంటను కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానని, ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రేపల్లె దేవదాస్, జి.రాజు, రైతు సంఘం మండల నాయకులు బి.నర్సిములు, రైతులు గోవర్ధన్, మదిలేటి, శ్రీనివాసులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు విడుదల చేయాలి

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డి ఆర్.డి.ఓ. పిడి ఆఫీసులో ఏపిడి చంద్రశేఖర్ కు మరియు మేనేజర్ కు ఉపాధి హామీ కూలీల జీతాలు వెంటనే విడుదల చేయాలనీ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బంగారి పర్వతాలు మాట్లాడుతూ ఉపాధి హామీ హక్కుదారులైన కూలీలకు రోజువారి వేతనం 400 రూపాయలకు పెంచుతూ ఒక ఆర్థిక సంవత్సరంలో 150 రోజుల పని దినాలు కల్పించాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఫీల్డ్ ఉద్యోగ భద్రత కల్పిస్తూ పే స్కూల్ వర్తింపజేయాలని,జనవరి మాసం నుండి మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలను తక్షణమే చెల్లించి ఉపాధి హామీలో పని చేయుచున్న మిగతా అన్ని స్థాయిల ఉద్యోగుల మాదిరిగానే మా ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా %ఖీజు% లుగా కన్వర్ట్ చేసి కనీస వేతనం 25 వేల రూపాయలు ఇవ్వాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డ్స్ ఇచ్చి విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేస్ ఇవ్వాలని, అదేవిదంగా %ఎ%4779 సర్కులర్ ను రద్దుచేసి లిస్టు 3 కింద తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారి న్యాయమైన ఆరు డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు.కార్యక్రమంలో తాలూక ఉపాధ్యక్షుడు నార్లపురం శ్రీశైలం,బిజినపల్లి మండల అధ్యక్షులు మ్యాతరి సత్యం,మరియు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షులు ఏ వేమన్న,టి.శాంతయ్య,కే. నాగేంద్రం,పి రాములు, పిరు,పి.కురుమయ్య, ఆర్.రాజు, వెంకటయ్య,ఎ న్ కురుమూర్తి, జి.మల్లేష్, రవి,శైలజ,హనుమంతు శర్మ,వెంకటస్వామిలు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు ప్రతి గింజను కొంటాం





**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** రైతులు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అధికారులతో చర్చించి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో తడిచిన మొక్కజొన్న ధాన్యాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకే తమ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అకాల వర్షం వల్ల రైతులకు ఇబ్బందులు కలిగాయని వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గంలో ఎక్కడ రైతులకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.విపక్షాలు విమర్శలు మాని రైతులకు అండగా నిలిచే విధంగా ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన పంటకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వం రైతుల పక్షపాతి కాబట్టే ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్ల కు 500/- రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,డైరెక్టర్లు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార వేదిక. భూ భారతి చట్టం

**అలంపూర్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** భూ భారతి చట్టం రైతులకు చుట్టంలా ఉంటూ, సమస్యల పరిష్కార వేదికగా నిలుస్తుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి తెలిపారు.సోమవారం ఆలంపూర్ లోని బి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో అలంపూర్ శాసన సభ్యులు విజయుడు,జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో కలిసి ఎంపీ పాల్గొన్నారు. భూ భారతి చట్టం అందులోని అంశాలను వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. పలువురు రైతుల సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లిమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. రైతుల పక్షపాతిగా,వారి సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్య మంత్రి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు.గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు, కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని, అధికారులు కూడా నిస్సహాలుగా ఉండి పోయారని అన్నారు.ఈ దుస్థితిని మారుస్తూ, పేద రైతుల కన్నీళ్లను తుడిచే ఉద్దేశంతో డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు భూభారతి చట్టాన్ని ప్రారంభించామన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రతి వారం కలెక్టర్,తహసీల్దార్ సహా సంబంధిత అధికారులతో సమీక్షలు జరిపి భూ సమస్యలపరిష్కారంపై స్వయంగా పర్యవేక్షణ చేస్తానని ఎంపీ తెలిపారు. గత ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేశారని,వారు చేసిన భాకీలకు అసలు,వడ్డీలు కడుతూనే.. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని గుర్తు చేశారు.రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని,రైతు భరోసా ఇస్తున్నామని,సన్నాలకు రూ. 500 బోనస్,ఇందిరమ్మ ఇండ్లు,రూ. 500 సిలిండర్ రాయితీ,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు పెంపు, సమీకృత గురుకుల పాఠశాలలు, రేషన్ షాపు ద్వారా పేదలకు సన్న బియ్యం,పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు,ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను అమలు



చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం రైతుల, పేదల, మహిళల,యువత కోసమే కట్టుబడి పనిచేస్తోందని,ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల భూమి వివాదాలను పరిష్కరించి, భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతమవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు.భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.అంతకముందు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఆలంపూర్‌లో జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## మల్లు రవి కి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర యువ నాయకుడు ఏ ఎం ఎస్ శ్రవణ్ కుమార్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 21:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గంలో అల్లంపూర్ చౌరస్తాలో భూభారతి పై రైతు అవగాహనా సదస్సుకు హాజరు అయినటువంటి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి కి ఘన స్వాగతం పలికి శాలువా తో రాష్ట్ర యువ నాయకుడు కె ఎంఎస్, శ్రవణ్ కుమార్ రాయల్ స్టేట్ జిఎస్,సుకన్య, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ కే ఎంఆర్,యేసు ఆధ్వర్యంలో అలంపూర్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అద్దకుల అయ్యన్న సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ వరికుంట్ల గణేష్,మనోపాడ్ మండలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కాషాపోగు శేఖర్,వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం ఇటిక్యాల మండలం యూత్ కాంగ్రెస్ సంకటి రాజేష్,వైస్ ప్రెసిడెంట్ కాషాపోగు విజయ్ గద్వాల్ మండలం యూత్ కాంగ్రెస్ కే,నరసింహ,మల్లకల్ మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వినోద్, ఆత్మీయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జంక్ ఫుడ్ తీసుకోరాదు



**కర్నూల్, (టౌన్ ) ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** ఆయుష్ పోషణ పక్వాడ కార్యక్రమం లో భాగంగా సోమవారం నాగర్ కర్నూలు పట్టణంలోని సంజయ్ నగర్ కాలనీ ప్రైమరీ పాఠశాలలో ఆయుష్ వైద్యులు డా.షాబాజ్ మాలిక్ విద్యార్థుల కు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.షాబాజ్ మాలిక్ మాట్లాడుతూ విద్యార్థులు జంక్ ఫుడ్ తీసుకోరాదని దాని వల్ల ఆరోగ్య ఇబ్బందులు వస్తాయని,ఆకుకూరలు,పళ్ళు తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్, ఫార్మాసిస్ట్ మురళి,కృష్ణ గౌడ్,యోగా శిక్షకులు అంజలి,రవి కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**గద్వాల( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 21:** గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం ఈడుగోనిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో గద్వాల హనుమంతు నాయుడు స్వగృహం నందు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.పార్టీలో చేరిన వారు రమేష్,చంద్రన్న, రాజు, గోవర్ధన్, బిసన్న, నరసింహులు, కొండపల్లి రాజా,చెన్నయ్య,బిసన్న మరియు తదితరులుకు బాసు హనుమంతు నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎమ్మెల్యే వాకిటి శ్రీ హరి సహకారంతోనే ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**ముంపు గ్రామాల బాధితులు**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** మక్తల్ నియోజకవర్గంలోని ముంపు గ్రామాలైనా అనుగొండ,అంకెన్ పల్లి, దాదన్ పల్లి, నేరడగం,భూత్పూర్ గ్రామాల సమస్యలకు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సహకారంతోనే శాశ్వత పరిష్కారం అవుతుందని ముంపు గ్రామాల బాధితులు సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ ముంపు గ్రామాల బాధితులు మాట్లాడుతూ గత 40 సం.ల క్రితం నిర్మించిన జూరాల ప్రాజెక్టు వలన రెండు రాష్ట్రాలకు తాగు,సాగునీటి అవసరాలకోసం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2007 లో జీ.వో.1050 ద్వారా జోగులాంబ గద్వాల జిల్లా లోని ఉప్పేర్, నాగర్ దొడ్డి, గార్లపాడుతో పాటుగా మక్తల్ నియోజక వర్గంలోని అనుగొండ,అంకెన్ పల్లి, దాదన్ పల్లి గ్రామాలు పునరావాస గ్రామాలుగా ప్రకటించడం జరిగింది. ఆనాటి నుండి ఇండ్లకు పరిహారం ఇచ్చి నూతన గ్రామాలుగా ఏర్పాటు కోసం పునరావాసం ఏర్పాటు చేయడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం,మాజీ ఎమ్మెల్యే పూర్తిగా ఈ గ్రామాలను పట్టించుకోలేదు, ఏనాడూ కూడా ముంపు గ్రామాల పట్ల అసెంబ్లీలో అడిగింది లేదు, అటువైపు చూసింది లేదు. అదేవిధంగా జీ.వో.122 ద్వారా నేరడగం,భూత్పూర్ గ్రామాల ప్రజలు పట్ల పూర్తిగా పరిహారం రాక పునరావాసం రాలేక నిర్లక్ష్యానికి గురై అరిగోస పడుతున్నప్పటికీ ఆనాటి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన తీరు పాలకుల నిర్లక్ష్యం ఈ గ్రామాల ప్రజల దౌర్భాగ్యం అనుకోవాలన్నారు. అట్టి చిరకాల సమస్యలను గుర్తించిన ఇక్కడి ముంపు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తన సమస్యలుగా ఎదుర్కుంటూ సందర్భం వచ్చిన ప్రతిసారీ అసెంబ్లీ లో కానీ,ప్రజా వేదిక లో గాని,మీడియా సమావేశాలలో గాని ఇక్కడి ప్రజలు అనుభవిస్తున్న బాధలు చూడలేక ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా ఇంఛార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్ళి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరలోనే ఈ గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ప్రయత్నం చేస్తున్న మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి కృషి మరువలేనిదన్నారు. మక్తల్ ఎమ్మెల్యే సహకారంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న అనుగొండ గ్రామానికి నూతన ఆర్%ఆర్ సెంటర్ లో 42 కోట్ల 11 లక్షల రూపాయలతో మౌలిక సదుపాయాల కొసం పరిపాలన అనుమతులు తీసుకొచ్చిన ఎమ్మెల్యేకి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ముంపు గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా త్వరలోనే అంకెన్ పల్లి,దాదన్ పల్లి గ్రామ ల డీఎన్ నోటిఫికేషన్ వేసి వారికి కూడా సత్వర న్యాయం కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్న సంగతి మర్చిపోకూడదు.. మరియు ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వ పథకాల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సంగంబండ,భూత్పూర్ రిజర్వాయర్ ల కింద పంట కాలువలు, డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ కోసం రైతులకు సాగు,తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడి ఎమ్మెల్యే ఈ జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి 4 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరిన విషయాన్ని మర్చిపోకూడదు అని చెప్పడం జరిగింది. మరియు అహర్నిశలు ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే గారిపై అసత్య ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించడం జరిగింది. ఇట్టి సమావేశం లో మక్తల్ మాజీ జెడ్పీటీసీ(ఏఎంసీ చైర్మన్) లక్ష్మా రెడ్డి,మక్తల్ మాజీ ఎంపీపీ గడ్డం పల్లి హన్మంతు,నేరెడ్ గోం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, అనుగొండ మాజీ సర్పంచ్ గడ్డం రమేష్, భూత్పూర్ నాయకులు చెన్నయ గౌడ్, ముంపు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నిబద్ధతతో విధులు నిర్వహించి,ప్రజల మన్ననలు పొంది పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి:జిల్లా ఎస్పీ టి శ్రీ నివాసరావు



**గద్వాల ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** క్రమశిక్షణ తో మెలుగుతూ ప్రజల మన్ననలు పొందేలా బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు హోమ్ గార్డ్స్ అధికారులకు సూచించారు.మహబూబ్ నగర్ జిల్లా నుండి రొటేషన్ వారిగా జోగులాంబ గద్వాల్ జిల్లా కు కేటాయించబడి జిల్లాకు వచ్చిన 53 మంది హోమ్ గార్డ్స్ అధికారులతో జిల్లా ఎస్పీ గ్రివెన్స్ హాల్ నందు ఈ రోజు ఇంట్రాక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,జిల్లాలో విధులు నిర్వహించేందుకు రొటేషన్ పద్ధతిలో మహబూబ్ నగర్ నుండి జోగులాంబ గద్వాల్ జిల్లా కు వచ్చిన హోమ్ గార్డ్ అధికారుల సంక్షేమం పై ఇక్కడి పోలీస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరుగుతుందని, విధుల పరంగా ఏలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.అలాగే సిబ్బంది క్రమశిక్షణతో మెలుగుతూ ఆరోగ్యం పై దృష్టి పెట్టడంతో పాటు రోజు వారి విధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటిస్తూ ముందుకూ వెళ్ళాలని,కేటాయించిన ఎం టి సెక్షన్, జనరల్ డ్యూటీ,బ్లూ కోల్ట్స్,ట్రాఫిక్ మరియు తప్పొల్ విభాగాలలో నేటి నుండి విధులు కేటాయించడం జరుగుతుందని,తాము పని చేసే విభాగంలో మరింత నైపుణ్యం పెంచుకోవాలని అన్నారు.నిబద్ధత తో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొంది పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు,ఆర్ ఐ.వెంకటేష్,ఆర్.ఎస్ఐ విజయ్ భాస్కర్,మహబూబ్ నగర్ జిల్లా నుండి వచ్చిన హోమ్ గార్డ్స్ అధికారులు/ సిబ్బంది పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

**గద్వాల ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సోమవారం గద్వాల పట్టణంలో వక్ఫ్ బోర్డు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి జెండాలతో నిరసన శాంతియుత ర్యాలీ చేపట్టారు.ధరూర్ మెట్ లోని దర్గా నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగింది.ముస్లింలు చేపట్టిన ఈ ర్యాలీకి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత,మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్‌కేశవ్,వివిధ పార్టీలనాయకులు,ప్రజా సంఘాల నాయకులు మద్దతు పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చెందిన ఆస్తులను దోచుకునేందుకు కొత్త చట్టాలను తీసుకువచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.దీనిని యావత్ జాతిపై దాడిగా గుర్తించి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రజలకు పిలుపునిచ్చారు.





## మత్తు పదార్థాల నిర్మూలన గురించి పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు:డీఎస్పీ ఎన్ లింగయ్య

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి :** ఏప్రిల్21:సోమవారం రోజు కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని డిఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు.గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో,పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని డీఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో %ూూ×% ఆంజనేయులు, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి,డాగ్ హ్యాండ్లర్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలకు భయపడి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**గద్వాల ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన ఈరన్న కుమారుడు వినోద్ ఇంటర్ మొదటి సంవత్సరం ఎం ఏ ఎల్ డి ప్రభుత్వ కళాశాల గద్వాలలో చదువుతున్నాడు.పరీక్షలు సరిగా వ్రాయలేదని,పరీక్షలో ఫెయిలవుతానేమోనని బెంగతోటి 09.04.2025న,పురుగుల మందు తాగాడు.చికిత్స నిమిత్తం హైదరాబాదులో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు.విద్యార్థి తండ్రి ఈరన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యదర్శి కె. మాణిక రాజ్ సూచించారు.సోమవారం నారాయణపేట పర్యటన కు వచ్చిన ముఖ్యమంత్రి కార్యదర్శి కి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గా%శీ%గ్వర్, బేన్ షాలోమ్ పుష్ప గుచ్చాలిచ్చి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో ముఖ్యమంత్రి కార్యదర్శి భూ భారతి పోర్టల్ , తాగునీటి సమస్యపై కలెక్టర్, అదనపు కలెక్టర్ల తో సమీక్ష జరిపారు. భూ భారతి పోర్టల్ అమలు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మద్దూరు మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులు, సదస్సులో రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల గురించి జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పైలెట్ మండలంలో రైతులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన సమస్యల ను పోర్టల్ లో నమోదు చేసి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

# సోషల్ మీడియా, ఏఐ పై అప్రమత్తంగా ఉండాలి

**హైదారాబాద్ గ్రేట్ తెలంగాణ న్యూస్:** మీడియా భవిష్యత్ కు ప్రశ్నార్థకంగా సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పట్ల అప్రమత్తంగా ఉండాలని, దీనిపై త్వరలో హైదరాబాదులో జాతీయస్థాయి వర్క్ షాప్ ను నిర్వహిస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా సోమశిలలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ మూలంగా భవిష్యత్తులో మీడియా రంగంలో మ్యాన్ పవర్ లేకుండా చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కల్పితాలతో ఏఐ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం పొంచి ఉందని, దీనిపై జర్నలిస్టులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియా విప్లవం భావ ప్రకటన స్వేచ్ఛకు మంచి వేదిక అయినప్పటికీ దానిని అడ్డుపెట్టుకొని కొన్ని శక్తులు అలజడి సృష్టించడం సహించరానిది అన్నారు. రాజ్యాంగం భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించిందే కానీ ఇతరుల స్వేచ్ఛను హరించే హక్కు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన అక్రిడిటేషన్ జీవో అప్రజాస్వామికంగా ఉందని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆ జీవను రద్దు చేస్తూ గదా అక్టోబర్ మాసంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కమిటీ వేశామని , అంతేకాకుండా ఆ కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందన్నారు. త్వరలో దీనికి సంబంధించిన జీవో విడుదల కాను ఉందని ఆయన స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని, ఈ విషయమై ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. అక్రిడిటేషన్ కమిటీలను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం ఉద్యమాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్ అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 65 ఏళ్లుగా పోరాడుతున్న చరిత్ర తమ సంఘానికే ఉందని అన్నారు. సంఘ నాయకులకు ప్రభుత్వ పదవులు వచ్చినంత మాత్రాన, సంఘ ప్రయోజనాల కోసం కాదని ఆ పదవుల బాధ్యతలు వేరుగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయు ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, ఉచిత విద్య తదితర సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తమ సంఘం వినతి మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెడికవర్ ఆసుపత్రుల్లో ఉండే ఆర్థోపెడిక్, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు హెల్త్ కార్డులపై చికిత్స చేసేందుకు ఆసుపత్రి యాజమాన్యం నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. గత కార్యవర్గ సమావేశం అనంతరం చేపట్టిన కార్యకలాపాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ నివేదిక సమర్పించారు.

## ప్రజా వాణీ వినతులను త్వరగా పరిష్కరించాలి

**నాగర్ కర్నూల్, (టౌన్) ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** ప్రజావాణి లో కార్యక్రమంలో వచ్చిన వినతులు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఏ ఓ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్లో నిర్వహించిన ప్రజా వాణీలో ప్రజలతో స్వయంగా ప్రజల సమస్యలను విని వారినుండి వినతులను తీసుకున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో,కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**-జిల్లా అధ్యక్షుడిగా గడ్డం విజయ్**

**నాగర్ కర్నూల్, (టౌన్)ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ గెస్టు హౌస్ లో అంబేద్కర్ జాతర జిల్లా కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎండీ నిజాముద్దీన్,అధ్యక్షుడిగా గడ్డం విజయ్,ప్రధాన కార్యదర్శిగా వంగూరి జయశంకర్,కోశాధికారిగా మద్దెల చంటి,ఉపాధ్యక్షులుగా నూతనగంటి నరేష్,చింతపల్లి వేణు,మిద్దె రాములు,జిల్లా కార్యదర్శులుగా జిలకర బాలస్వామి,నరిగె నరేందర్,సహాయ కార్యదర్శులగా గోరెటి సూరి,ప్రచార కార్యదర్శిలుగా మంచెల విష్ణు,చింతపల్లి శివ శంకర్,మంతటి గోపి,నారిమల్ల ఆంజనేయులు, సలహాదారులుగా కళ్ళ నిరంజన్,జన్ను సాయి బాబు తో పాటు 40 మంది సభ్యులతో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు గడ్డం విజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ సిద్దాంతాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్ళి బహుజన సమాజాన్ని జాగృతం చేస్తూ బహుజన రాజ్యాధికార దిశగా చిత్త శుద్ధితో పని చేయడంలోనే బాగంగానే ఈ కమిటీ ఏర్పాటు చేసుకొని ఏప్రిల్ చివరన అంబేద్కర్ జాతరను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న పిఆర్సి ని ప్రకటించచాలి

**అలంపూర్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** పెండింగ్ లో ఉన్న డిఏ లను, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అలంపూర్ పట్టణంలోనీ స్థానిక ఎమ్మార్సీ భవనంలో టీఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి అతిథులుగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.రమేష్, ప్రధాన కార్యదర్శి ఎం.గోపాల్ మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు యు.కుమార్ నాయుడు, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ బిసన్న హాజరు కావడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.రమేష్ మాట్లాడుతూ... ప్రభుత్వం కేవలం 7 శాతం మాత్రమే విద్యకు బడ్జెట్ కేటాయించిందని, నిధులు లేకుండా విద్యా వ్యవస్థ ఎలా బాగుపడుతుందని తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పిఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లను కాపాడుకోవాలని సూచించారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుతూ స్కూళ్లలో పిల్లల ఎన్రోల్మెంట్ పెంచాలని సూచించారు.



# భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ 'భూ భారతి' చట్టంతో న్యాయం

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం "భూ భారతి" చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మండలంలోని రైతు వేదికల్లో భూ భారతి – ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,ఆర్డిఓ రమాదేవి, తాసిల్దార్ తులసీరామ్, ఎంపీడీవో విటల్, సంబంధిత, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణిలో పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటి ఈ భూ భారతి చట్టం కింద ఎటువంటి భూ సమస్యలు అయినా సరే ఖచ్చితంగా పరిష్కారమవుతాయని తెలిపారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలను తొలగించి, రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు. సమస్యల పరిష్కారం దిశగా ఈ భూ భారతి చట్టంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని, అదే ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రథమంగా ఈ చట్టంలోని సెక్షన్ – 4(4) ప్రకారం.. ఎవరైనా రైతుల భూమికి సంబంధించి రికార్డులో లేకున్నా, తప్పుగా ఉన్నా, రికార్డు వేరే పేరు మీద ఉన్నా కానీ, లేదంటే సర్వే నంబర్ మారిపోయినా, అటువంటి సమస్య కలిగిన వారు తహసీల్దార్ లకు దరఖాస్తు చేసుకొని, ప్రతిపక్ష వ్యక్తిపై అప్పీల్ చేసుకుంటే, ఈ మేరకు వారిని విచారించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అలాగే ఈ చట్టం ద్వారా సేల్ డీడ్ కింద పూర్తి వివరాలను ప్రస్తావించవచ్చని, భూముల సర్వే మ్యాపు, సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని, రెండంచెల అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని, భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు స్వయంచాలికంగా (ఆటోమేటిక్) మ్యుటేషన్ జరుగుతుందని, నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని వెల్లడించారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు అంతకుముందు సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామ స్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వారు వివరించారు. ఈ అవగాహన సదస్సులో సంబంధిత అధికారులు,నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మాన్ కిషన్ సుభేదార్,సత్యనారాయణ,మల్లారెడ్డి, విఠల్ గౌడ్,పాపయ్య,సంగమేశ్వర గౌడ్,భక్తుల కిషోర్,సంగమేశ్వర్, మహేష్ రెడ్డి,సర్వాణి లక్ష్మణ్,రాజు గౌడ్ , సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

**నర్వ ఏప్రిల్ 21ప్రజా జ్యోతి :** ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ఏ ఎం ఓ విద్యాసాగర్ అన్నారు. సోమవారం నర్వ మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బడి పండుగ వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం తదుపరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, డాన్స్ ప్రోగ్రాం,నాటికలు తదితర కార్యకలాపాలతో చిన్నారులు ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్వ మండలానికి యాస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా కోటిన్నర రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరు అయినట్లు ఏ ఎం ఓ విద్యాసాగర్ తెలిపారు. ఇందులో 90% నిధులను కేవలం విద్య మీద ఖర్చు చేసేవిధంగా కలెక్టర్ ఆదేశించారన్నారు. రాబోయే విద్యా సంవత్సరం లో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని ప్రజలందరూ అత్యుత్తమ విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందుతున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని కోరారు. అనంతరం



పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సాధారణంగా డిగ్రీ స్థాయిలో జరిపే గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ప్రాథమిక స్థాయిలోనే జరిపి భవిష్యత్ చదువుల పట్ల విద్యార్థులకు ప్రేరణ కల్గించాలనే సదుద్దేశ్యంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోసెక్టోరల్ అధికారి నాగార్జున రెడ్డి,పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,ఏ ఏ పీ సి చైర్మన్ మంజుల,పి ఆర్ టి యు మండల అధ్యక్షులు సూరం వెంకటేష్,కొత్తపల్లి హెడ్మాష్టర్ రాఘవరెడ్డి,సీపూర్ హెడ్ మాస్టర్ ఉస్మాన్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మల్లేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆటంకం కలిగిస్తూ రోడ్డుపై విగ్రహాలు పెట్టిన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తాం.

**ఇరువర్గాలు చర్చించుకొని పరిష్కరించుకోవాలి**

**ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



**కొల్చారం (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 21, :** ప్రభుత్వ రోడ్డుపై ఎలాంటి అనుమతులు లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఆటంకం కలిగిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం లో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రి నడిరోడ్డుపై వెలసిన అంబేద్కర్ విగ్రహంతో పాటు అదే రోడ్డుపై చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు రోడ్డు ధ్వంసం చేసిన రోడ్డును పరిశీలించారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు నష్టపరుస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేసి జైలు పంపడంతో పాటు రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా విగ్రహాలు పెట్టుకోవాలను కుంటే ప్రభుత్వ అనుమతులు తీసుకొని ప్రజలకు ఆటంకం కలగకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇరు వర్గాల వారు గ్రామంలో చర్చించుకుని సమస్యను పరిష్కరించకపోతే ఎన్ని రోజులైతే పోలీస్ క్యాంప్ ఉంటుందో అన్ని రోజులకు సంబంధించిన ఖర్చులను గ్రామపంచాయతీపై వేయడం జరుగుతుందని వెల్లడించారు. వెంట డి ఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్ లు ఉన్నారు.

# త్వరలోనే అక్రిడేషన్ కార్డులు

**నాగర్ కర్నూల్, టౌన్ - ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు త్వరలోనే జారీ చేయడం జరుగుతుందని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి తో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జర్నలిస్టులు స్థానిక సమస్యలతో పాటు పలు అంశాలను ప్రెస్ అకాడమీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేసేదిలేదని %ఖఔజీ (×జీఖ% ) పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసారు జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులుజారీ జాప్యం విషయంలో మాట్లాడుతూ త్వరలోనే కొత్త కార్డ్ లు జారీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు , హెల్త్ కార్డులు అంశంపై ప్రభుత్వంతో చర్చించామని ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం



కోసం ఎన్ని అడ్డంకులు ఎదురొచ్చినా పోరాడి సాధించుకుంటామని ఈ సందర్భంగా జర్నలిస్టులకు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో రాజీ పడేది లేదని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాం నారాయణ, నరేందర్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టు పలుస విజయ్ కుమార్కందికొండ మోహన్ సాయిలు సాగర్, యాదగిరి, కొండ కింది మాధవరెడ్డి, కిషోర్ , భరత్, వినయ్,మలేష ధర్వేష్



## పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ ప్రజాజ్యోతి, ఏప్రిల్ 21,:** హవేలీ ఘన్పూర్ మండలంలో పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.సోమవారం హవేలీ ఘన్పూర్ మండలంలో అదనపు కలెక్టర్ నగేష్, బూరుగుపల్లి గజిరెడ్డిపల్లి, కుచన్ పల్లి విస్తృతంగా పర్యటించి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రిజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హవేలీ ఘన్పూర్ మండలంలో కుచాన్పల్లి, ఐకెపి కొనుగోలు కేంద్రం, బూరుగుపల్లి, గాజిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేయగా సమర్ధవంతంగా కొనుగోలు జరుగుతున్నట్లు , నిర్వాహకుల ద్వారా తెలుసుకొని ధాన్యం కొనుగోలు లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు . కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలనిఆదేశించారు. .కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్ సి ని సందర్శించిన స్టేట్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్

**కొల్చారం (ప్రజాజ్యోతి)** తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్ సోమవారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించారు. మరియు ఆయుష్మాన్ భారత్ సెంటర్ అంశాని పల్లి గ్రామాన్ని సందర్శించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , మరియు నర్సాపూర్ డివిజన్ అధికారిని డాక్టర్ సృజనా , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమేష్ , ఎస్ మదన్మోహన్ ఎం పి హెచ్ ఓ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 21 రైతులు ప్రభుత్వము ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు మండల పరిధిలోని కుకుట్లపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సోమవారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు దళారుల చేతిలో మోసపోకుండా కొనుగోలు సెంటర్లలో విక్రయించితే గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నప్పటికీ కొన్ని సెంటర్లలో తూకం జరగకపోవడం బాధాకరమన్నారు ప్రభుత్వం అధికారులు వెంటనే



చొరవ తీసుకొని ధాన్యం తూకం వేసి రైస్ మిల్లులకు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆంజనేయులు ఆర్ఐ శ్రీహరి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామ గౌడ్ నాయకులు కాంతారావు గుంజరి ప్రవీణ్ కుమార్ నాయి కోటి రాజు శ్రీనివాస్ పోలా నవీన్ కుమార్ మండల ప్రముఖులు తదితరులున్నారు

## బీటీ రోడ్డు పనులను సదరు కాంట్రాక్టర్ తొందరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 21:** బీటీ రోడ్డు పనులను తొందరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు సోమవారం రోజున మండల పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామం నుండి తండాలకు 1.75 లక్షల రూపాయలు మంజూరు కావడంతో దాదాపు 1.9 కిలోమీటర్ల బీటి రోడ్డు పనులకు అదేవిధంగా ఒక లక్ష ఎనిమిది వేల రూపాయలు మంజూరు కావడంతో 2.3 కిలోమీటర్ల వరకు బి టి రోడ్డు నిర్మాణముకు శంకుస్థాపన చేశారు అదేవిధంగా బుజరంపేట గ్రామం నుండి రంగంపేట వరకు బీటి రోడ్డు కోసం 3.5 కోట్ల రూపాయలు మంజూరు కావడంతో 4.3 కిలోమీటర్ల దూరం బీటీ రోడ్డు నిర్మాణం కు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు త్వరితగతిన బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్ మండల



ప్రముఖులు సారా రామ గౌడ్ కిషోర్ గౌడ్ గుంజరి ప్రవీణ్ కుమార్ పోల నవీన్ కుమార్ కాంతారావు నాయి కోటి రాజు అమ్మాయిపేట ఎల్లం ప్రభాకర్ గౌడ్ శ్రీనివాస్ తండా పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు

## మేధావులను అ గౌరవ పరచడం సరైంది కాదు

**కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 21 :** మండల కేంద్రమైన కొల్చారంలో వివాదాస్పదమైన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు, శివాజీ విగ్రహ ఏర్పాటు పనులను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్చారం గ్రామస్తులు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి, మహనీయుడని, చత్రపతి శివాజీ మహనీయుడేనని వారి ఇరువురిని అగౌరవపరచడం సరైంది కాదన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు సంయమనంతో వ్యవహరిం స్తున్నారన్నారు. సమస్యకు మంచి పరిష్కారం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఆయన వెంట మెదక్ డిఎస్పి



ప్రసన్నకుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్, దళిత సంఘాల నాయకులు సంజీవ్, శాంతయ్య, పెంటయ్య, దోమకొండ సత్యనారాయణ, వల్లే కిరణ్, సోక్కోల మహేష్ తదితరులు ఉన్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ జరగాలి

**కొల్చారం (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 21, :** రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ వెంట వెంటనే జరగాలని ధాన్యం సేకరణకు సంబంధించిన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొల్చారం, అప్పాజీపల్లి, పోతంశెట్టిపల్లి, గ్రామాలలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన వెంటనే రైస్ మిల్ అలాట్మెంట్ చేసి ధాన్యానికి సరియైన రవాణా సౌకర్యం కల్పించి రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ జరగాలన్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా బోనస్



ఇవ్వాలని అలాగే ధాన్యం తూకం వేసిన 72 గంటలలో రైతు ఖాతాలు డబ్బులు జమ చేయాలని శంకర్, మండల యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు, వినోద్ నాయక్, రమేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కన్న బిడ్డలను చంపిన కసాయి తల్లి....

తూప్రాన్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 21 : తన ఇద్దరు పిల్లలతో కలిసి ఓ తల్లి హల్ది వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తూప్రాన్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది .పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా మసాయిపేట్ మండల కేంద్రానికి చెందిన వడ్డెర మమతా(30) సోమవారం మధ్యాహ్నం తన కుమార్తెలు పూజిత (7), తేజస్విని(5) తో కలిసి కుటుంబ కలహాల కారణంగా తల్లి తన ఇద్దరు బిడ్డలతో హల్ది వాగులో దూకింది. ఈ ఘటనలో తల్లి ప్రాణాలతో బయటపడగా, ఇద్దరు కూతుర్లు చనిపోయారు. చిన్నారుల బాబాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తూప్రాన్ పోలీసులు తెలిపారు.

## "భారాస"రజతోత్సవ సభను విజయవంతం చేయాలి....

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా రెడ్డి.**



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 21:** ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25వ వసంతంలో కి అడుగుపెడుతున్న సందర్భంగా కేసీఆర్ అధ్యక్షతన ఈనెల 27న వరంగల్ జిల్లా హన్మకొండ..ఎల్కతుర్తి లో జరిగే పార్టీ రజతోత్సవ వేడుకకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగినటువంటి అభివృద్ధిలో రైతుసంక్షేమం, మహిళాసంక్షేమం,యువ సంక్షేమం చూశామని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పదహారు నెలల్లో రైతులు మహిళలు వృద్ధులు పడుతున్నటువంటి ఇబ్బందులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సినటువంటి అవసరముందన్నారు. మళ్ళీ కేసీఆర్ పాలన వస్తేనే మా బతుకులు బాగుపడతాయనే విశ్వాసంతో ప్రజలు ఉన్నారని అన్నారు,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని అలాగే మళ్లీ కేసీఆర్ గారి నాయకత్వాన్ని బలపరచి అధికారంలోకి తీసుకొచ్చే విధంగా పార్టీ నాయకత్వం సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రమేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,కృష్ణా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి అశోక్ గౌడ్, శ్రవణ్ కుమార్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పని చేసిన డబ్బుల కోసం కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న మహిళ

**కుల్కచర్ల మండలం ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** కుల్కచర్ల మండలంలో రాజకీయ నాయకుల అండతో అక్రమాలకు పాల్పడుతున్న ఉపాధి హామీ సిబ్బంది ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలపై ప్రశ్నించినప్రజలకు కూలీ డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు పెడుతున్న ఫిల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ సిబ్బంది అక్రమాలకు వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన తిరిగి పోస్టింగ్ ఇప్పిస్తున్న రాజకీయ నాయకులుఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ పరిగి నియోజకవర్గంలోని కుల్కచర్ల మండల కేంద్రంలో ఉపాధి కార్యాలయం ముందు మహిళా ధర్నా చేస్తుంది కూలీ డబ్బుల కోసం మహిళా ధర్నా చేస్తుంది. విధి లేని పరిస్థితుల్లో చేసిన పనికి కూలి డబ్బులు అక్రమలకు పాల్పడుతున్నాడని మహిళ ఉపాధి హామీ కార్యాలయం ముందు ఆందోళన చేస్తుంది

# మాజీ జెడ్పిటిసి పై అనుచిత వ్యాఖ్యలు తగదు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:** మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్తా పై కొందరు కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని,వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణా గౌడ్,శివ్వంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు.సోమవారం మండల కేంద్రమైన శివ్వంపేట లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.పది సంవత్సరాలకు ముందు మండల కేంద్రమైన శివ్వంపేట ఏవిధంగా ఉండేదో కాంగ్రెస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో వీధి వీధినా సిసి రోడ్ల నిర్మాణం, ప్రధాన రోడ్డుపై బటర్ ఫ్లై లైట్లు,ఆరు వాటర్ ట్యాంకులు,మండల వ్యాప్తంగా 56 బోర్లు తవ్వకం,చిన్నపిల్లలు ఆడుకోవడానికి చిల్డ్రన్ పార్కునిర్మాణం,ఎంతోమంది అభాగ్య కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ,మహేశ్ గుప్తా ప్రతి దినం మండలంలో ఏదో ఒక గ్రామంలో పర్యటించి,చనిపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి,ఆ కుటుంబాలకు చేదోడు,వాదోడుగా వుంటూ,ఆ కుటుంబాలకు రూ. 5 వేలు, 10 వేల చొప్పున వారి పరిస్థితిని బట్టి ఆర్థిక సహాయం చెయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా మోడల్ మార్కెట్ యార్డును నిర్మించి ఈరోజు ఎంతోమంది వ్యవసాయ కుటుంబాలకు,చిరు వ్యాపారాలకు కూరగాయలు విక్రయించుకొని జీవనం పొందుతున్నాయన్నారు. అదేవిధంగా హాస్పిటల్ ప్రహరీ అలాగే ఉన్నదని, క్వార్టర్స్ ఉన్న స్థలంలోనే మార్కెట్ యార్డ్ నిర్మించామన్నారు. మీ హయాంలోనే ప్రభుత్వ ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం స్థలంలో నిర్మించిన గెస్ట్ హౌస్ ఈరోజు ఎవరికి ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ నాయకులు హేద్దేవా చేశారు. ఫోటో కాల్ వివాదంలోకి ఎమ్మెల్యేను లాగాలని చూస్తే ఊరుకుండేది లేదని రమణ గౌడ్ హెచ్చరించారు. మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా,తన సొంత డబ్బులతో ఇస్తూ సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తుంటే, చూస్తూ ఓర్వలేక వారు ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు దుయ్యబట్టారు,, ఆపదలో ఉన్న కుటుంబాలకు పైసలు పంచుతున్నాడని ఆరోపించడం అవివేకమని,చాతనైతే మీరు కూడా డబ్బులు పంచాలి లేదా మూసుకొని కూర్చోవాలి అంతేతప్ప చిల్లర ప్రకటనలు చేయవద్దని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరినీ సొంత పార్టీ నేతలు తప్పు పడుతున్నారని వారు గుర్తు చేశారు. ఈ సమావేశం లో నాయకులు లక్ష్మీ నరసయ్య,మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్,బాసంపల్లి రాములు,వంజరి కొండల్,దొడ్లే అశోక్,పంబాల సంతోష్,కుంట రాజు,ముదగల రాజు,త్రినేష్ గౌడ్,వజ్ర హరిప్రసాద్,వజ్ర శ్యామ్,గోమారం అజయ్,తదితరులు ఉన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత,,

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన బాసంపల్లి శ్రీధర్ గౌడ్ కు,మరో మహిళ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన చెక్కులు సోమవారం నాడు బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగింది,బాధిత కుటుంబాలకు సహాయనిధి చెక్కులు మంజూరుకు కృషి చేసిన నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డికి బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చింత స్వామి పిలుట్ల గ్రామం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,ఇదిలా ఉండగా పిల్లుట్ల గ్రామానికి చెందిన మంగలి శ్రీనివాస్ కొన్ని రోజుల క్రితం కాలు విరిగి బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మనో ధైర్యం కల్పించారు.






## నీటి సమస్య లేకుండా చేయడం తన బాధ్యత..

**పరిగి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** వేసవికాలంలో నీటి సమస్య లేకుండా చేయడం తన బాధ్యత అని దీని కొరకు ఎల్లప్పుడు అందుబాటులో వుంట్నానని మాజీ కౌన్సిలర్ సమీన మీర్ తాహెర్ అలీ అన్నారు. పరిగి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో కాలునికి నీరు అందించే బోరు మోటార్ పని చేయకపోవడంతో కాలనీవాసులకు తీవ్ర ఇబ్బంది ఎదురు అవుతుందని తెలిసిన వెంటనే మాజీ కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ మున్సిపల్ సిబ్బందితో కలిసి వెంబడే మోటర్ ను రిపేరు చేయించారు. దీనితో కాలనీకి నీటి సమస్య తీరినట్లు అయిందని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా మునిసిపల్ సిబ్బందికి కాలనీ వాసులు నజ్జు బాయ్, మస్తాక్, అంజద్, పాల్గొన్నారు.

# వాట్సప్ గ్రూపులో హద్దుమీరిన ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు,,,,

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:** స్మార్ట్ ఫోన్ లో వాట్సప్ వాడుతున్నారా తస్మాత్ జాగ్రత్త,, హద్దు మీరితే ఇక జైలుకే అంటున్న పోలీస్ శాఖ ,,,, శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులు వాట్సాప్ గ్రూపులో దురుసుగా వ్యవహరించినందుకు శివ్వంపేట పోలీసులు కేసు నమోదు చేశారు,ఎఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేట గ్రామానికి చెందిన పత్రాల త్రినేష్ గౌడ్,గోమారం అజయ్,రుస్తుంపేట నవీన్ కుమార్,లు శివ్వంపేట మండల కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తాను ఉద్దేశిస్తూ వాట్సప్ గ్రూపులలో రోడ్డు మీద బట్టలూడిపోయేలా చంపుతామంటూ మెసేజ్లు పోస్ట్ చేశారని,కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్ పోలీస్ స్టేషన్ కి వచ్చి దరఖాస్తు ఇచ్చినారు అని తెలిపారు,ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ తెలిపారు,



## కాంగ్రెస్ కండ్లు బైర్లు కమ్మేలా రజతోత్సవ సభ..!

**జగదేవ పూర్ : ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ కండ్లు బైర్లు కమ్మేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించబోతున్నట్లు జగదేవపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొండ పోచమ్మ మాజీ డైరెక్టర్ దాచరం కనకయ్య తెలిపారు, సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఒకే వేదికపై లక్షలాది మంది జై తెలంగాణ అని నినదిస్తే అధికార పక్షానికి దడ పుట్టాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను సాధించి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ పాలనలో విఫలమైందని ఆరోపించారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు ప్రభుత్వాన్ని తిడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ను కాదని రేవంత్రెడ్డిని నమ్మి మోస పోయామని కంటతడి పెడుతున్నట్లు చెప్పారు.ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు.రజతోత్సవ సభ కోసం వాల్ రైటింగ్ చేయిస్తే కాంగ్రెస్ నాయకులు వాటిని తుడిచివేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 26న నిర్వహించే జాబ్ మేళాను కావాలనే 27వ తేదీకి మార్చి పోలీసు అధికారులతో ప్రచారం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి గానీ ఇలాంటి దిక్కుమాలిన పనులేంటని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో హక్కులు సాధించుకో వాలని, లక్షలాదిగా రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## అగ్నివీర్ లో ఉద్యోగం ఎంపికైన రైతు బిడ్డ

**నంగునూరు( ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతానికి చెందిన నిరుపేద యువకుడు మొక్కవోని ఆత్మవిశ్వాసంతో దృఢ సంకల్పంతో అగ్నివీర్ ఆర్మీలో ఉద్యోగం సాధించాడు. ఉద్యోగం రాకముందు ఏం చేసేవాడు అతనికి స్ఫూర్తి ఎవరు అనే విషయాలను తెలుసుకుందాం. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజుపల్లి గ్రామానికి చెందిన బండి లక్ష్మీ- తిరుపతి యాదవ్ అనే దంపతులు ముగ్గురు పిల్లలు వృత్తిరీత్యా వ్యవసాయం చేస్తూ వాళ్ల పిల్లలను వాళ్ల స్థోమత కు దగ్గట్టుగా పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ చిన్న కుమారునికి చిన్న వయసు నుండే ఆర్మీ లో ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో అటు తల్లితండ్రులకు వ్యవసాయంలో సహాయం చేస్తూ తను అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఆదివారం రాత్రి విడుదల చేసిన ఫలితాలలో బండి శ్రీనివాస్ యాదవ్ ఎంతో శ్రమించి రెండవ ప్రయత్నంలో ఆర్మీలో ఉద్యోగం సాధించాడు. చిన్నతనం నుంచి ఆర్మీలో ఉద్యోగం సాధించి దేశసేవ చేయాలనే బలమైన కోరిక ఉండేదని రెండవ ప్రయత్నంలోనే ఆ కోరికను నెరవేర్చుకున్నందుకు చాలా సంతోషంగా ఉన్నట్లు తెలిపారు.రెండు ప్రయత్నలలో పోయిందని ఏలాంటి నిరాశ చెందకుండా మళ్ళీ ప్రయత్నించి నాలుగు సంవత్సరాల కష్టం తో మూడవ సారి విజయవంతమైనట్లు తెలుపుతున్నాడు. యువత పట్టుదలతో గమ్యాలను నిర్దేశించుకుని గమ్యాన్ని చేరేంతవరకు విశ్రమించకుండా సక్సెస్ అయ్యేంతవరకు శ్రమించాలని అన్నారు. వారి తల్లిదండ్రుల స్ఫూర్తితో విజయన్ని అందుకున్నట్లు తెలిపారు శ్రీనివాస్ ఆర్మీలో ఉద్యోగం రావడం పట్ల కుటుంబం తో పాటు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు



# కార్పొరేట్ స్కూళ్ళ మాయాజాలం

**తాండూర్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** కార్పొరేట్ స్కూళ్ల మాయదారి ర్యాంకులతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తాండూర్ శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల పైన చీటింగ్ కేసు నమోదు చేయాలని పిడిఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు సోమవారం తాండూర్ మండల విద్యాధికారి వెంకయ్య గౌడ్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ మాట్లాడుతూ తాండూర్ లో కొనసాగుతున్న శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల వద్ద, జెఈ మెయిన్స్ ర్యాంకుల పేరుతో తల్లిదండ్రులను మోసం చేయడం కోసం కటౌట్లను ఏర్పాటు చేశారని చెప్పారు. ఫీజుల వసూలు కోసం విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడం వాళ్ళ నైజం గా మారిందన్నారు.

హైదరాబాద్ ఇతర నగరాలలో శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేటు కళాశాలలో వచ్చిన జేఈ మెయిన్స్ పరీక్షలలో సాధించిన ర్యాంకులను ఒకో విద్యార్థి రెండు కళాశాలలో చదివి ,ర్యాంకులు సాధించినట్లు తప్పుడు ప్రకటనలు చేస్తూ వాటిని తాండూర్ బ్రాంచ్ ల వద్ద కటౌట్లు ఏర్పాటు చేసి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు. విద్య బుద్ధులు నేర్పించాల్సిన విద్యాసంస్థలే మోసాలకు తెర లేపుతూ ఉంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఎక్కడో వచ్చిన ర్యాంకులను చూపిస్తూ స్థానిక పాఠశాలలలో తప్పుడు ప్రచారం చేస్తూ, తల్లిదండ్రులను మోసానికి గురి చేస్తు కోట్ల రూపాయలను కొల్లగొడుతున్న శ్రీ చైతన్య



నారాయణ కార్పొరేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నత అధికా రులు స్పందించి పాఠశాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న శ్రీ చైతన్య ,నారాయణ పాఠశాలల యజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమ కార్య చరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకుడు అశోక్ ఉన్నారు.

### తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం

-మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు ప్రచారానికి దిగితే సంబంధిత పాఠశాలల యజమానులపై చర్యలు తీసుకోక తప్పదని తాండూరు మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ హెచ్చరించారు. మరో మారు పాఠశాలలను సందర్శిస్తానని చెప్పారు.

## దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకే భూ భారతిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**మోమిన్ పేట్. ఏప్రిల్ 21. (ప్రజా జ్యోతి ) :** దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని వికారాబాద్ జిల్లా పాలనాధికారి ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారు తనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజల దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనామాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహద పడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, గిరిజన ప్రజల భూ సమస్యలు పరిష్కరించినట్లైతే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా ద్వారా లబ్ది పొందుతారని, ఆ దిశగా పని చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు తమ సమస్యలను తెలుసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయల్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలిదీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకే భూ భారతిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మోమిన్ పేట్. మండల్ పరిధిలో దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరుకు భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని వికారాబాద్ జిల్లా పాలనాధికారి ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారు తనాన్ని



పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజల దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనామాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహద పడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, గిరిజన ప్రజల భూ సమస్యలు పరిష్కరించినట్లైతే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా ద్వారా లబ్ది పొందుతారని, ఆ దిశగా పని చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు తమ సమస్యలను తెలుసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయల్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 2వ, తేదీ నుండి నూతన చట్టం భూ భారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వసతి గృహంలో చేపట్టిన మరమ్మతుల పనులను కలెక్టర్ పరిశీలించారు. సామాగ్రి నిల్వ గదిలో ఉన్న బియ్యాన్ని పరిశీలించి నాణ్యతపై వసతి గృహ సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, మండల పరిధిలోని ఆయా గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.